తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
27 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :

## రాజన్న క్షేత్ర అభివృద్ధికి రూ.10 లక్షల విరాళం అందించిన హైదరాబాద్ భక్తులు



**వేములవాడ, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ పనులకు భక్తులు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన భక్తులు నీలగిరి శంకర్రావు, ప్రసూన దంపతులు ఆలయ అభివృద్ధి కోసం రూ.10 లక్షల భారీ విరాళాన్ని అందజేశారు. ఆదివారం ఆలయాన్ని సందర్శించిన దంపతులు, ఈ విరాళానికి సంబంధించిన చెక్కును దేవస్థాన కార్యనిర్వాహణ అధికారికి సమర్పించారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములైన దాతలకు అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, వేద పండితులతో ఆశీర్వచనాలు చేయించారు.



## నూతన హాస్పిటల్ ప్రారంభించిన విప్

**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడ పట్టణంలో నూతనంగా నెలకొల్పిన సింధు పిల్లల హాస్పిటల్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందిన పట్టణంలో ఇలాంటి హాస్పిటల్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అలాగే ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరనిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



### క్రీడాకారులను ప్రోత్సహించేందుకు

# క్రికెట్ పోటీలు

- క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది
- సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 26(జనంసాక్షి) :**
గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే సంకల్పంతో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.ఆదివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కీర్తిశేషులు అల్లాడి అరవిందరావు స్మారక అర్థం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఎస్ పి ఎల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో వేసవి సమయంలో యువత పెడదోవ పట్టవద్దనే సంకల్పంతో యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,అబ్బయ్య గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్లు,కమిషనర్ తిప్పరాజు రమేష్, జిల్లా నిర్వాహకులు సంజీవ్, క్రాంతి,వేముల అనిల్,సతీష్, సిద్ధా తిరుపతిలతోపాటు క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.



### స్వీయ జన గణన ప్రక్రియను

# విజయవంతం చేయాలి

### వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ(జనంసాక్షి):**
జన గణన 2027లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన ప్రక్రియను పట్టణ ప్రజలందరూ విజయవంతం చేయాలనీ వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు.?వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఉపాధ్యాయులకు జన గణనపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడిజిటల్ జన గణనలో భాగస్వాములు కావాలనీ ఆన్‌లైన్ స్వీయ గణన?ఇంటి నుండే మీ జనాభా వివరాల నమోదు చేసుకోవచ్చన్నారు. జన గణన 2027లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన ప్రక్రియను పట్టణ ప్రజలందరూ వినియోగించుకుని విజయవంతం చేయాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఆదివారం వేములవాడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జన గణన ప్రక్రియపై ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి జన గణన ఇది అని, తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న ఈ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఏప్రిల్ 26 నుండి మే 10వ తేదీ వరకు ప్రజలు తమంతట తామే ఆన్‌లైన్ ద్వారా వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా కేవలం 5 నిమిషాల్లో స్వీయ



గణన పూర్తి చేయవచ్చని, ఈ వెబ్‌సైట్ పూర్తి సురక్షితమైనదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చే సమాచారం గోప్యంగా ఉంటుందని, దీనివల్ల ప్రభుత్వ పథకాలకు ఎలాంటి ఇబ్బంది కలగదని వెల్లడించారు.?ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న తర్వాత వచ్చే 11 అంకెల ఎస్ఇ, ఐడిని భద్రపరుచుకోవాలని, మే 11 తర్వాత ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు దీనిని చూపించి ధృవీకరించుకోవాలని సూచించారు. జన గణన విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులు, ఎన్యూమరేటర్లు ప్రజలకు అవగాహన కల్పించి, సర్వేలో అడిగే 34 ప్రశ్నలకు సరైన సమాచారం సేకరించాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ , ప్రైవేట్ ఉద్యోగులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా స్వీయ గణన చేసుకోవాలని, ఇంటికి వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించి సమయాన్ని ఆదా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయులు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రపంచంలో ఎక్కడైనా ఎప్పుడైనా అంతిమ విజయం ప్రజలదే


### సామాజిక ఉద్యమకారుడు లింగమూర్తి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** ప్రపంచంలో ఎక్కడైనా ఎప్పుడైనా ప్రజలదే, విజయమని సామాజిక ఉద్యమకారుడు కొంకట లింగమూర్తి అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పాలకులు ప్రజల అభీష్టం మేరకు పనిచేయాలన్నారు.ఆర్టీసీ సమ్మె మొదలైన రెండు రోజులలోనే సమ్మెను విరమింప చేసిన రాష్ట్ర ప్రభుత్వం.గత ప్రభుత్వాయంలో ఆర్టీసీ వాళ్లు సమ్మె చేస్తే ఎన్ని నిర్బంధాలు ఎన్ని కక్ష సాధింపు చర్యలు 50 రోజుల ఆర్టీసీ సమ్మెలో సెల్ఫ్ డిస్మిస్ అన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు డిస్మిస్ చేసినారు ఆర్టీసీ సంఘాలను రద్దు చేశారన్నారు.సంఘాలలో ఎలక్షన్లు పెట్టమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం 31 డిమాండ్లలో 28 డిమాండ్లను ఒప్పుకొని ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కార్మికుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సమ్మె విరమింపజేసిన రాష్ట్ర ప్రభుత్వానికి సామాజిక ఉద్యమకారుడు కొంకటి లింగమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వాసవి మాత అమ్మవారి ఆశీస్సుల తో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 26(జనంసాక్షి) :**
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అమ్మవారిని వేడుకొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలో గల శ్రీ వాసవి మాత దేవాలయంలో ఆదివారం జరిగిన వాసవి మాత జయంతి,వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న విజయ రమణారావు కు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు,ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విజయ రమణారావు మాట్లాడుతూ, తమ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందని అన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాసవి మాత జయంతి వేడుకలను ప్రభుత్వపరంగా నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు విజయ రమణారావు ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి,పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి,అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్,ప్రధాన కార్యదర్శి తొడుపునూరి రాజేంద్రప్రసాద్, క్యాషియర్ కొమురవెల్లి (కేబి శ్రీనివాస్),నార్ల శ్రీనివాస్,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు బాదం వాణి ఉమాశంకర్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ తో పాటు వాసవి క్లబ్ ,వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ప్రతినిధులు,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,వైస్ చైర్మన్ అంతటి పుష్పలత,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ కమిషనర్ తో పాటు కౌన్సిలర్లు ,నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అర్చకులు చంద్రశేఖర్ శర్మ,వల్లకొండ మఠం మహేష్ ఆధ్వర్యంలో పలువురు అర్చకులు అమ్మవారికి అభిషేకం,హోమాలు, కుంకుమ పూజలు,పల్లకి సేవ కార్యక్రమం వైభవంగా అంగరంగ వైభవంగా జరిగాయి.

### మేడే పోస్టర్ ఆవిష్కరణ

# లేబర్ కోడ్స్ రద్దుకు పోరాటం ఉధృతం చేయాలి




**గోదావరిఖని, జనంసాక్షి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ పిలుపునిచ్చారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయు) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐఎఫ్టీయు కార్యాలయంలో 140వ మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ, 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం కార్మికులు చేపట్టిన ఉద్యమాలను గుర్తుచేశారు. ఆందోళనలపై పెట్టుబడిదారీ వర్గం కాల్పులు జరిపి ఆరుగురు కార్మికులను హతమార్చిందని, అనేకమంది నాయకులను ఉరితీసి జైలుకు పంపిందని తెలిపారు. కార్మికుల త్యాగాలు, రక్తపాతం మేడే చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని అన్నారు. అప్పటి నుండి నేటి వరకు మేడేను కార్మిక వర్గం ఘనంగా నిర్వహిస్తూ, చికాగో కార్మికులకు విప్లవ జోహార్లు అర్పిస్తోందని చెప్పారు. 8 గంటల పని దినం, కనీస వేతనాలు, కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటాలు సాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను బలహీనపర్చే ప్రయత్నంలో భాగంగా నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చిందని, 12 గంటల పని విధానం అమలు చేసే దిశగా రాష్ట్రాలకు సూచనలు ఇస్తోందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షుడు ఈ. నరేష్, ప్రధాన కార్యదర్శి బి. అశోక్, ఉపాధ్యక్షుడు చిలుక శంకర్, జిల్లా నాయకులు ఈదునూరి రామకృష్ణ, ఐ. రాజేశం, ఎం. దుర్గయ్య, గుండేటి మల్లేశం, ఎం. కొమరయ్య, కే. ఎల్లయ్య, ఎడ్ల రవికుమార్, పోగుల శేఖర్, గుండు రాజయ్య, ఆర్. రాయమల్లు, దుర్గం పోచయ్య, వి. మల్లేశం, ఎస్. ప్రసాద్, కే. మల్లేశం, ఎస్. తిరుపతి, ఈ. బాబు, నారాయణ, జె. బానేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు



**గంభీరావుపేట ఏప్రిల్ 26 (జనం సాక్షి):** కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు అని ఇందిరమ్మ ఇండ్ల అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు, ఆదివారం రోజున కొత్తపెల్లి గ్రామంలో మూడు ఇందిరమ్మ ఇండ్ల గృహాలను ప్రారంభించి వారికి సారే సీరే లను పర్శ హన్మాండ్లు అందించారు ,ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు, రెండో విడతలో 3500 ఇండ్లు సిరిసిల్ల నియోజకవర్గము కు మంజూరు కానున్నాయన్నారు, పార్టీలకు అతీతంగా ఇందిర ఇండ్లను మంజూరు చేస్తున్నామని అదేవిధంగా అన్ని ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయనున్నట్లు పర్శ హన్మాండ్లు తెలిపారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఉచిత బస్ సౌకర్యం, తెల్ల రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని అతి త్వరలో లక్ష మందికి కొత్త పింఛన్లు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంమంజూరు కు ఏర్పాట్లు జరుగుతున్నాయని పర్శ హన్మాండ్లు తెలిపారు, ఎన్నికల్లో ఇవ్వని హామీలు కొత్త పథకాలు కూడా రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టారని అందులో సన్నబియ్యం పథకము ఒకటన్నారు, ఇంకా ఇందిరమ్మ సామూహిక ఇన్సూరెన్స్ పథకాన్ని కూడా తీసుకొస్తున్నారని ఇది పేదలకు ఒక వరం లా ఉపయోగపడుతుంది అన్నారు, నూతనంగా గృహప్రవేశం చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కాన్స్టెన్సీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పంపించిన సారే సీరే లను కాంగ్రెస్ నాయకులతో కలిపి లబ్ధిదారులకు పర్శ హన్మాండ్లు అందజేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, ఏఎంసి డైరెక్టర్ ఆజం, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుర్రం రాజు గౌడ్, సీనియర్ నాయకులు ఎలుక రాజు, చింతల అనిల్ కుమార్, పెద్దూరు దేవయ్య, కాజా, ఎదుల్ ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాడుగుల మానస స్వామి, మౌనిక శ్రీకాంత్, స్వప్న శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు,

# నిరుపేద మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 26 (జనం సాక్షి )** సిరిసిల్ల నెహ్రూ నగర్ 6వ వార్డు లో నిన్నటి రోజు శనివారం నిరుపేద కుటుంబానికి చెందిన బూర్ల రజిత అనే యువతి అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి మృతురాలి దహన ఖర్చుల కింద 6వవార్డు కు చెందిన కౌన్సిలర్ దూడం రజని- శ్రీనివాస్ 5000 రూపాయలు, చిమ్మని ప్రకాష్ 2000 రూపాయలు అందించగా, చిమ్మని సుదర్శన్, ఆనందం విశ్వనాథం లు వెయ్యి రూపాయల చొప్పున అందించి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. వీరి వెంట తాటి వెంకన్న, బూర బాబి, వెంకటేశం, పోలు పాపయ్యలు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన పట్టు వస్త్రాలు అందించిన ఏళ్ల బాల్ రెడ్డి

**ముస్తాబాద్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద సుంచు శ్రీదేవి(నవ్య) ఈశ్వర్ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోని గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి . ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మట్ట రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి గజ్జల రాజు, ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, గజ్జల దేవరాజు, మిరుదొడ్డి భాను, మోహన్ రెడ్డి, భాను, వకీల్ వాతపు మొగిలి, సుంచురాజు, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది



## రవీంద్రభారతిలో గోదావరిఖని శాలిని నృత్య ప్రదర్శన



గోదావరిఖని, జనంసాక్షి: ప్రపంచ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన సిరికొండ శాలిని శాస్త్రీయ నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించింది. సులోచన కళాక్షేత్రం, లలిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాలిని తన నృత్య ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా ప్రముఖ నాట్య గురువు వేదాంతం రామలింగ శాస్త్రి చేతుల మీదుగా ఆమె ప్రశంసా పత్రాన్ని స్వీకరించింది. రవీంద్రభారతి వేదికపై ప్రదర్శన ఇచ్చిన శాలినిని గోదావరిఖనికి చెందిన పలు నాట్య, కళా సంస్థలు, కళాకారులు అభినందించారు.

## పనుల వద్ద సౌకర్యాలు లేక అల్లాడుతున్న ఉపాధి కూలీలు

**ముత్తారం ఏప్రిల్ 26(జనంసాక్షి)** ప్రభుత్వం ఉపాధి పనుల వద్ద సౌకర్యాలు కల్పించి వడదెబ్బ నుండి కూలీలను కాపాడాలని ప్రభుత్వం చెప్పుతున్నా పనుల వద్ద సౌకర్యాలు లేక ఉపాధి కూలీలు అల్లాడుతున్న అధికారులు మాత్రం స్పందించడం లేదని గ్రామాలలోని కూలీలు ఆరోపిస్తున్నారు.ఎండను సైతం లెక్క చేయక గత రోజులు పని చేసిన కూడా ఒక వారం కూడా కూలీ డబ్బులు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఉపాధి పనుల వద్ద చలువ పందిళ్లు,మంచినీటి సౌకర్యం కల్పించడంలేదని పని ప్రదేశాలలో నీడ మెడికల్ కిట్లు సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరుతున్నారు. పని ప్రదేశాలలో మెడికల్ చెట్లు నీడ వసతి మంచినీళ్లు ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులు చెబుతున్న స్థానిక అధికారులు మాత్రం అమలు చేయడం లేదని ఆరోపించారు. కొన్ని గ్రామాలలో ఉపాధి కూలీలు పనులు అడుగుతున్న అధికారులు పనులు కల్పించడం లేదని ఆరోపించారు.ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి పని ప్రదేశాలలో నీడ మెడికల్ కిట్లు కనీస సౌకర్యాలు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

## సూరమ్మ ప్రాజెక్టు సందర్శించిన కలెక్టర్ సత్యప్రసాద్ ప్రభుత్వ విప్ ఆది శీను

**కథలాపూర్ ఏప్రిల్ 25 (జనం సాక్షి)** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం కలికోట సూరమ్మ ప్రాజెక్టు ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి సందర్శించారు ప్రాజెక్ట్ పనులు పరిశీలించి పనుల పురోగతిపై అధికారులను వివరాలు తెలుసుకున్నారు. త్వరలో ప్రారంభం కానున్న ఎడమ, కుడి కాలువ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ మదన్మోహన్ ఆర్డీవో జితేందర్రెడ్డి, ఎం పీ డి ఓ శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు తోట్ల అంజయ్య సర్పంచ్ ఎండి అజీమ్ ఏఎంసి చైర్మన్ నారాయణరెడ్డి డైరెక్టర్లు వార్డ్ మెంబర్స్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



### ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు

## హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 26 (జనం సాక్షి);** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, సీపీఓ శ్రీనివాసాచారి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## నందిపేట్ పిహెచ్సిని సందర్శించిన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్



**నందిపేట ఏప్రిల్ 26 జనం సాక్షి:** మండల కేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలు డాక్టర్లుండే విధంగా, 30 పడకల ఆరోగ్య సెంటర్ గా చేయాలనే ఉద్దేశంతో స్థానిక సర్పంచ్ ఎర్రం సిలిండర్ లింగం, నందిపేట మండల సర్పంచులంతా కలిసి రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహకు విన్నవించడంతో సాధ్యాసాధ్యాలను అంచనా వేసేందుకు శనివారం తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ నందిపేట్ పీఎస్సీ ని సందర్శించారు. హాస్పిటల్లోని ల్యాబ్, డెలివరీ రూమ్, ఎమర్జెన్సీ ఐసీయూ, ఫార్మసీ, వివిధ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ డిఎంహెచ్వో డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ.... నందిపేట మండల కేంద్ర ప్రైమరీ సెంటర్ ను 24డాక్టర్స్ ఉండేలా, అలాగే 30 పడకల సామర్థ్యం కొరకు స్థానిక నాయకులు ఆరోగ్యశాఖ మాత్యులను కలిసి విన్నవించారని, అందులో భాగంగా ఈరోజు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ టిపిహెచ్చి ని సందర్శించడం జరిగిందని, 30 పడకల హాస్పిటల్ కొరకు సౌకర్యాలను పర్యవేక్షించామని, ఆరోగ్యశాఖ మాత్యులకు, అధికారులకు రిపోర్ట్ చేరవేయడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ ఎర్రం సిలిండర్ లింగం మాట్లాడుతూ... నందిపేట మండల కేంద్ర జనాభాని దృష్టిలో పెట్టుకొని, అలాగే మండలంలోని వివిధ గ్రామాల నుండి ఈ ప్రైమరీ సెంటర్ కు రోగుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ప్రభుత్వం 30 పడకల సెంటర్ ను కేటాయిస్తే పేద ప్రజలకు మేలు జరుగుతుందని, ఆరోగ్యం పేరిట ప్రైవేటు దవఖానాలు ప్రజలను తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారని , అందుకే రెండు రోజుల కిందట నందిపేట మండల ప్రజా ప్రతినిధులమంతా ఆరోగ్యశాఖ మంత్రివర్యులకు విన్నవించడంతో సానుకూలంగా స్పందించి వెనువెంటనే ఉన్నతాధికారులను సందర్శన కొరకు పంపడం, వారు రావడం, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కూడా సానుకూలత తెలపడం చాలా సంతోషకరమని, త్వరలోనే 30 పడకల ఆసుపత్రిని నిర్మించుకోవడం కూడా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్మూర్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవీందర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, పి హెచ్ ఎన్ పద్మావతి, ఉమ్మెడ సర్పంచ్ బ్యాగరీ జీవన్, కంబకటి ముత్యం, అస్సు, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### డాక్టర్, కె, పున్నంచందర్, సైకాలజిస్ట్



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 26 (జనం సాక్షి) శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సమానంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పలువురు డాక్టర్లు సూచించారు. సిరిసిల్లలోని రాజీవ్ నగర్ లో

హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, శివాని హాస్పిటల్స్, సిరిసిల్ల వారి సౌజన్యంతో ఈరోజు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కార్తికేయన్ యం.డి. పల్మనాలజిస్ట్, డాక్టర్ శివరామకృష్ణ డెంటల్ వైద్య నిపుణులు, కె.పున్నంచందర్, సైకాలజిస్ట్ వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని, ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఛాతి, ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు డాక్టర్ కార్తికేయన్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, కాలుష్యం, పొగతాగడం, అనారోగ్యకర అలవాట్ల వలన శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, దగ్గు, అలసట వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. దంత వైద్య నిపుణులు డాక్టర్ శివరామకృష్ణ మాట్లాడుతూ దంత ఆరోగ్యం కూడా శరీర ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ కె . పున్నంచందర్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి, కుటుంబ సమస్యలు, వ్యసనాల కారణంగా మానసిక సమస్యలు పెరుగుతున్నాయని, అలాంటి పరిస్థితుల్లో కౌన్సెలింగ్, మానసిక ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్, సైకాలజిస్ట్ పున్నంచందర్, వార్డు కౌన్సిలర్ మామిడాల మహేశ్, ఏలగొండ ఆంజనేయులు, అంతడ్పుల రాము, శ్రీనివాస్, గద్దె ప్రకాశ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కర్మాగారం బాధితులకు

### దళారుల నుంచి డబ్బులు ఇప్పించాలి

### టిఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్ ఎఫ్ సి ఎల్)లో ఉద్యోగాల పేరుతో మోసపోయిన బాధితులకు దళారుల నుంచి డబ్బులు తిరిగి ఇప్పించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ెండున్నర సంవత్సరాలుగా ఈ సమస్యను పట్టించుకోకుండా మాట దాటవేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. దళారులను జైలుకు పంపించి డబ్బులు ఇప్పిస్తానన్న హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకోవాలని అన్నారు. బాధితుల డబ్బుతో గోదావరి ఒడ్డున 18 ఎకరాల భూమి కొనుగోలు చేసి, దానికి లే--అవుట్ అనుమతులు ఇప్పించడం దారుణమని విమర్శించారు. ఉద్యోగాలు వస్తాయని నమ్మి పలువురు బాధితులు తమ భూములు, స్థలాలు, కుటుంబ సభ్యుల నగలు అమ్మి దళారులకు డబ్బులు ఇచ్చారని గుర్తు చేశారు. దళారులు డబ్బులు తిరిగి చెల్లించకపోతే భవిష్యత్తులో వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వం బాధితులకు న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. అవసరమైతే బాధితులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర పెట్రోలియం శాఖ అధికారులను కలుస్తామని తెలిపారు. ఇంకా సమస్య పరిష్కారం కాకపోతే గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట టెంట్ వేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు, కార్మిక సంఘ ప్రతినిధులు, బాధితులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కప్ 2026 “సిరిసిల్ల డాల్ఫిన్” కైవసం



**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 25 (జనం సాక్షి )**కెసిఆర్ కప్ 2026 క్రికెట్ మ్యాచ్ గత నెల రోజులుగా జిల్లాలోని అన్ని మండలాలనుండి సుమారుగా 2500 మంది క్రీడాకారులు పాల్గొని , టోర్నమెంట్ ను విజయవంతం చేశారు. ఈ రోజుతో క్రికెట్ మ్యాచ్ ముగియడం తో సిరిసిల్ల నియోజకవర్గం లో స్థానిక టిఆర్ఎస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మ్మెల్యే కేటీఆర్ పర్యటించి రన్నర్ కు విన్నర్లకు కప్పును, మోడల్స్ ను అందించారు. క్రీడాకారుల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పోటాపోటీగా క్రికెట్ మ్యాచ్ లు కొనసాగగా సిరిసిల్లకు చెందిన డాల్ఫిన్స్ టీం విన్నర్ గా గెలుపొందింది, వేములవాడకు చెందిన వారియర్స్ టీం రన్నర్ గా నిలిచింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ క్రీడాకారులు పోటాపోటీగా కేసీఆర్ కప్ లో పాల్గొని, పోటాపోటీగా ఆడడం పట్ల వారందరినీ అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న 150 టీంలు గెలిచినట్లేనన్నారు 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రం అంతా సిరిసిల్ల వైపు చూసేలా క్రీడల్ని నిర్వహించుకుందామన్నారు. ఈ క్రీడలు రాజకీయాలకతీతంగా కొనసాగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, రాష్ట్ర నాయకులు కొండూరి రవీందర్రావు, గూడూరి ప్రవీణ్, మాజీ జెడ్పి చైర్పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి, ,టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, , క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు

### ఆభరణాలు సమర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 26:(జనం సాక్షి)**వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి పురస్కరించుకొని ఆదివారం కిషన్ గంజ్ లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ... ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోష కరమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ఆర్యవైశ్యులు ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు. అంతకు ముందు అమ్మవారికి ఆభరణాలు సమర్పించారు. వైభవంగా శోభాయాత్ర. ..నగరంలోని పెద్ద బజారులో గల నగరేశ్వర దేవాలయం వద్ద ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. శివాజీ నగర్ పెద్ద బజార్ గాంధీచౌక్ మీదుగా కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. ఒగ్గు కళాకారులు, పులి వేషాలు, బోనాలు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి ఊరేగింపు ఆద్యాంతం కన్నుల పండుగ కొనసాగింది. ఘనంగా డోలారోహణ...నగరంలోని కిషన్ గంజ్ వాసవి మాత ఆలయంలో అమ్మవారి నామకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా వాసవి మాతకు నామకరణం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షుడు పాల్తే రవి కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, కోశాధికారి మామిడి శేఖర్, పట్టణ సంఘం అధ్యక్షుడు ధనపాల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్ బాబా తాజుద్దీన్ ఉత్సవాల ఆహ్వానం



**గోదావరిఖని, జనం సాక్షి :**నాగపూర్ బాబా తాజుద్దీన్ వారి కాబుల్ కందహార్‌లో జరుగుతున్న ఉత్సవాల సందర్భంగా, గోదావరిఖని సప్తగిరి కాలనీలోని ఆశ్రమంలో కూడా ఆశ్రమ వ్యవస్థాపకులు, చైర్మన్ రెడ్డి బాబా వారి ఆధ్వర్యంలో ఈనెల 29న (బుధవారం) ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించబడును. కార్యక్రమ వివరాలు ఉదయం 9:00 గంటలకు -- జెండా ఆవిష్కరణ (పర్చమ్ కుషాయి) అనంతరం ఫాతిహా, సాయంత్రం 5:30 గంటలకు -- సప్తగిరి కాలనీ గ్రౌండ్ నుండి ఆశ్రమం వరకు షాహి చాదర్ ఊరేగింపు. సాయంత్రం 6:30 గంటలకు -- బాబా వారికి షాహి చాదర్ సమర్పణ. సాయంత్రం 6:45 గంటలకు -- సలాం ఫాతిహా. సాయంత్రం 7:30 గంటలకు -- అన్నప్రసాద వితరణ. 30న (గురువారం)ఉదయం 8:00 గంటలకు -- కూల్ కార్యక్రమం అనంతరం అన్నప్రసాద వితరణ జరుగును. ఈ పవిత్ర కార్యక్రమానికి మన ఆశ్రమ వ్యవస్థాపకులు రెడ్డి బాబా విచ్చేయుచున్నారు. భక్తుల ందరూ ఈ పుణ్య కార్యక్రమములో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఘనంగా వాసవి మాత జయంతి



**పిట్లం ఏప్రిల్ 26(జనం సాక్షి)** పిట్లం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనంలో వాసవి మాత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి కుంకుమ పూజలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడు గంగ ప్రవీణ్ మాట్లాడుతూ.... వాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల కులదేవతగా వాసవి మాతకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. ఆర్యవైశ్యులు వ్యాపార రంగంతోపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వాసవి మాత జయంతిని ఈ ఏడాది ప్రభుత్వపరంగా నిర్వహించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి మండల ఆర్యవైశ్య సంఘం తరఫున కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు బొడ్ల రాజు మహిళా కమిటీ అధ్యక్షులు ఉడుగుల ప్రేమల, మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి కూలర్ అందజేసిన సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్

**కమ్మర్ పల్లి ఏప్రిల్ 26(జనంసాక్షి)** మండల కేంద్రంలో 108 కార్యాలయంలో ఎండల తీవ్రతను తట్టుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని108 సిబ్బంది కమ్మర్ పల్లి సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ తెలుపగానే తక్షణమే108 కార్యాలయనికి ఆదివారం రోజున కూలర్ ని సర్పంచ్అందజేశారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది మాట్లాడుతూ మేము అడగ్గానే తక్షణమే స్పందించి మాకు కూలర్ వితరణ చేసిన సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్యాల సుభాష్ గౌడ్,రవి,మాజీ ఎంపీటీసీ సుధాకర్ భారత్ రెడ్డి,రమేష్108 సిబ్బంది సాగర్,విజయ్,శ్రీనివాస్ పాల్గొన్నారు.




## కలెక్టరేట్‌లో ఘనంగా వాసవీ మాత కన్యకా పరమేశ్వరి జయంతి

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 26 జనం సాక్షి:** వైశాఖ శుక్ల పక్ష దశమిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఆదివారం వాసవీ మాత కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సాయాగౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి, వాసవీ మాత కన్యకా పరమేశ్వరి చిత్రపటానికి పూలమాల వేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారికంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతోందని, ప్రతి ఏటా వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున అధికారికంగా ఈ ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించిందని అన్నారు. అన్ని వర్గాల వారి ఉత్సవాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కన్యకా పరమేశ్వరి మాత దేహ త్యాగం ద్వారా సహనము, శాంతిని ప్రబోధించారని, స్త్రీ శక్తి ఔన్నత్యాన్ని చాటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, వాసవి క్లబ్ ప్రతినిధులు, వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# మండలంలో డీజిల్ కొరత

**ముస్తాబాద్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలంలో ఆరు పెట్రోల్ పంపులు ఉన్నాయి ఏ పంపులో చూసిన డీజిల్ మాత్రం లేదు అని సమాధానం చెబుతున్న డీజిల్ పంపు నిర్వాహకులు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మేట రాజు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని ఎక్కడ కూడా డీజిల్ ,పెట్రోల్ ,గ్యాస్, కొరత లేదు అని పదే పదే చెబుతున్నారు. గత 15 రోజుల్ల క్రితం గ్యాస్ కొరత ఏర్పడి క్యూ లైన్ లో నిలబడే పరిస్థితి ఉండే. ఇప్పుడు డీజిల్ లేక వాహనాదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. మరో ఓ పక్క రైతులు చేతికొచ్చిన వరి పొలాలను కోసుకుందామంటే డీజిల్ లేక ఇబ్బందులు పడుతున్న హార్వెస్ట్ యజమాన్యం డిజిల్ దొరకడం లేదని బ్లాక్ లో కొంటె అధిక రేటు అయితుందని రైతులకు సమాధానం చెబుతూంటే తలలు పట్టుకుంటున్నారు. ఓ పక్క ఉరుములు మెరుపులతో చేతికొచ్చిన పంట నేల పాలు అవుతుందో ఏమో అని ఆందోళన చెందుతున్నారు. వెంటనే మండలంలో డీజిల్ కొరత లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు కోరారు కొమ్మెట రాజు




## కొండగట్టు నిత్యాన్నదన సత్రానికి భక్తుని విరాళం

మల్యాల ఏప్రిల్ 26 (జనం సాక్షి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో జరిగే నిత్య అన్నదానానికి ఆదివారం హన్మకొండకు చెందిన కె.విక్రమ్ కుమార్ కీర్తన దంపతులు 1 లక్ష రూ విరాళాన్ని ఏఈఓ హరిహర్నాథ్‌కు అందజేశారు.

ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు

**ముస్తాబాద్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు కూర సంతోష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభోగం శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగినది. వాసవి మాత ఉత్సవమూర్తితో పురవీధులలో ఊరేగింపు అమ్మవారికి పంచామృత అభిషేకాలు, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కూర సంతోష్, వైశ్య ప్రముఖులు పప్పుల శ్రీకాంత్, కూర బిక్షపతి, గందె చంద్రం, గందె రమేష్, బండారి సత్తయ్య, ఉప్పల చంద్రం, నార్ల శ్రీనివాస్, బొందుగుల శ్రీనివాస్, కూర నగేష్, మురికి వెంకటేశం, రాజూరి పెంటయ్య, కాసనగట్టు అంజయ్య గందె రవి, గంప సుధాకర్, మేడిశెట్టి సోమరాజు, పడమటింటి శంకరయ్య, నార్ల సతీష్, ఉప్పల అనిల్, కోటగిరి సతీష్, బండారి రమేష్, బొందుగుల రాజు, అయితే నందు, ఆర్యవైశ్య మహిళలు యువజన సభ్యులు వైశ్య నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా మీసేవ ఫెడరేషన్ సమావేశం
## కమిషన్ పెంపుకు కృతజ్ఞతలు,కొత్త కేంద్రాలకు బ్రేక్

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 26:(జనం సాక్షి)** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జిల్లా మీసేవ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సితారే క్షవీన్ రాజ్, జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సాహిద్ అలీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో మీసేవ రంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. మీసేవ కమిషన్ల పెంపుపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తూ,రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు,కమిషనర్‌కు ప్రతీకాత్మకంగా పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సితారే క్షవీన్ రాజ్ మాట్లాడుతూ కమిషన్ పెంపు ఉద్యమ ఫలితమని పేర్కొన్నారు,మీసేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదని,వాటి పరిష్కారం వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ మీసేవ ఫెడరేషన్ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు బైర శంకర్ మాట్లాడుతూ,మీసేవ నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కమిషన్ పెంపు సానుకూల నిర్ణయమని పేర్కొంటూనే,మిగిలిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే పలు జిల్లాల్లో జనాభాకు మించిన మీసేవ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. సుమారు ఎనిమిది జిల్లాల్లో ఈ పరిస్థితి కొనసాగుతున్నందున,కొత్త మీసేవ కేంద్రాలకు తాత్కాలికంగా అనుమతులు లేవు. అలాగే నిజామాబాద్ జిల్లాకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర కమిటీ రాకతో నిజామాబాద్ జిల్లా మీసేవ ఫెడరేషన్ సభ్యుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు,జిల్లా కార్యవర్గ సభ్యులు,మీసేవ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టుబోర్గ్ బీర్ సీసాపై కింగ్ ఫిషర్ స్టిక్కర్
## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మద్యం ప్రియులు

**గంభీరావుపేట ఏప్రిల్ 26 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో వైన్స్ షాప్ లో మందుబాబులకు వింత అనుభవం ఎదురైంది. కింగ్ ఫిషర్ బీర్ కొనుగోలు చేసిన వారికి, టుబోర్గ్ బీర్ సీసాపై కింగ్ ఫిషర్ స్టిక్కర్ వేసి విక్రయించిన ఘటన గంభీరావుపేట వైన్స్ లో వెలుగులోకి వచ్చింది. మండలంలోని ఓ మద్యం షాపులో మందుబాబులు కింగ్ ఫిషర్ బీర్ బాటిల్ కొనుగోలు చేశారు. సీసాను గమనించిన వారికి టుబోర్గ్ బీర్ సీసా పైన కింగ్ ఫిషర్ స్టిక్కర్ ఉన్నట్లు తేలింది. ఒక బ్రాండ్ సీసాలో వేరే బ్రాండ్ బీర్ ఉండటంతో మందుబాబులు అవాక్కయ్యారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అది చూసిన షాపు వర్కర్లు కస్టమర్లకు వేరే బీర్లు ఇచ్చి పంపించారు. తెలువని వారి పరిస్థితి ఏమిటని కొందరు వీటిపై పర్మనెంట్ రూములో గుసగుసలాడుతున్నారు. మరి బ్రాండ్ల మార్పిడి లేదా నకిలీ వ్యవహారంపై అధికారులు దృష్టి సారించాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.



# ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి

## నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి :**అహింస, శాంతి , ధర్మ రక్షణకు వాసవీ మాత ప్రతీక అని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మాత చిత్ర పటానికి పూల మాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని తెలంగాణ ప్రభుత్వం 2026 నుండి అధికారిక "రాష్ట్ర పండుగ"గా నిర్వహిశీచడానికి ఏర్పాట్లు చేయడం హర్షణీయమని అన్నారు. స్త్రీల ఆత్మగౌరవం కోసం, ధర్మాన్ని నిలబెట్టడం కోసం శ్రీ వాసవి మాత చేసిన ఆత్మత్యాగాన్ని గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. వాసవి మాత ఆశీస్సులు రామగుండం నగరశీ మీద ఉండాలని, అమ్మ ఆశీర్వాదం తో అందరం ఒక్కటిగా మన నగరాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిదురాల నాగరాజు , వడ్లూరి రవి , దాసరి సాంబమూర్తి ,నాయకులు మారెల్లి రాజిరెడ్డి , వేగోలపు శ్రీనివాస్ , గడ్డం శ్రీనివాస్ , బొంతల రాజేష్ , నగర పాలక సంస్థ అధికారులు శ్రీహరి , నవీన్ , పబ్బాల శ్రీనివాస్, తేజస్విని , సౌమ్య , ఆర్య వైశ్య సంఘం నాయకులు , మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. స్వీయ గణన చదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మేయర్ మహంకాళి స్వామి.. స్వీయ గణన సదవకాశాన్ని సద్వినియోగశీ చేసుకొని జనాభా లెక్కల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు తో కలిసి స్వీయ గణన ప్రారంభించారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ రామగుండం లో స్థానికంగా నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరూ ఇక్కడి జనాభా లెక్కల్లోనే నమోదు చేసుకోవాలని కోరారు. పదేళ్ళ పాటు ఉనికిలో ఉండే ఈ జనాభా లెక్కల ఆధారంగానే నిధుల విడుదల , అభివృద్ధి పనులు , సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయి కాబట్టి స్వస్థలం ఏదైనప్పటికీ నివాసం ఇక్కడే ఉంటున్నారు కాబట్టి ఇక్కడే నమోదు చేసుకొని సహకరించాలని కోరారు. స్వీయ గణన చేసుకోవడంతో సమయం ఆదా కావడంతో పాటు వివరాలు కూడా నిక్కచ్చిగా నమోదు అవుతాయని అన్నారు. స్వీయ గణన పై నగర పాలక సంస్థ సిబ్బంది నగరామంతా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ జనాభా లెక్కల్లో సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని అన్నారు . ఆధార్ కార్డు ఎక్కడ ఉన్నా నివాసం ఉంటున్న చోటే జనాభా లెక్కల్లో నమోదు చేసుకోవాలని అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా కల్పించిన స్వీయ గణన సదవకాశాన్నిఉపయోగించుకొని వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. వెబ్ సైట్ లో నమోదు చేసుకున్న తరువాత ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఐ డి నెశీబర్ చెప్తే ధృవీకరిస్తారని అన్నారు. నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ https://se.census.gov.iఅ అనే ఆన్ లైన్ లింకుతో స్మార్ట్ ఫోన్ సహకారంతో చేసుకొచ్చని అన్నారు . ఏప్రిల్ 26 నుండి మే 10 , 2026 వరకు స్వీయ గణన చేసుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. మే 11 నుండి ఎన్యూమరేటర్లు హౌజ్ లిస్టింగ్ బ్లాక్ ల వారీగా ఇంటింటికీ తిరుగుతారని అన్నారు. ఈ సంధర్భంగా జనాభా లెక్కల స్వీయ గణన పోస్టర్ ను మేయర్ ఆవిష్కరించారు. సెన్సస్ పెద్దపల్లి జిల్లా కో ఆర్డినేటర్ శ్రీ కాంత్ స్వీయ గణన చేసుకునే విధానంపై ప్రొజెక్టర్ సహకారంతో వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలని కవిత ముస్తాఫా , వడ్లూరి రవి , దాసరి సాంబమూర్తి , చిదురాల నాగరాజు నాయకులు చుక్కల శ్రీనివాస్ , గడ్డం శ్రీనివాస్ , వెగోలపు శ్రీనివాస్ , నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఆర్ ఓ ఆంజనేయులు టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , వార్డు అధికారులు , అసిస్టెంట్ లు ,మెప్మా , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సి.ఎం. రేవశీత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

### మల్లాపూర్ లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**మల్లాపూర్, ఏప్రిల్ 26 (జనం సాక్షి )**ఆర్య వైశ్యుల ఆరాధ్య దేవత వాసవి మాత జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం చాలా హర్షించ దగిన విషయం అని కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మల్లాపూర్ మాజి జడ్పీటీసీ జలపతి రెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ వాసవి మాత ఆలయంలో జరిగిన అమ్మ వారి జయంతి వేడుకల్లో అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడినారు. ప్రభుత్వం వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించడం పట్ల సి. ఎం. రేవంత్ రెడ్డి, వైశ్య కార్పొరేషన్ చేర్మెన్ కాల్వ సుజాత గుప్త, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ రావు ల చిత్ర పటాలకు మండల వైశ్య సంఘ అధ్యక్షులు అశ్విన్ కుమార్ గుప్త, కార్యవర్గము తో కలిసి జలపతి రెడ్డి పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం లో వాసవి మాతవిగ్రహం కు అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జరిగిన వేడుకల్లో మల్లాపూర్ ఉప సర్పంచ్ సోమరెడ్డి, పాలక వర్గం, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ గౌడ్, మల్లయ్య, రమేష్ లతో పాటు ఆయా గ్రామాల వైశ్యులు సతీ సమేతంగా,అధ్యక్షులు సోమా అశ్విన్ కుమార్. చింత శశిధర్, నూనె శ్రీనివాస్ రాగళ్ల వెంకటేశ్వర్లు మైలారపు నరేష్, సంగం శ్రీనివాస్, గాదే మనోహర్, యువజన విభాగం అధ్యక్షులు సామ కళ్యాణ్ ,సందీప్ పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### 'జీవనరేఖ' ఆసుపత్రి సర్పంచ్ సత్యనారాయణ



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకమాన్‌పూర్ మండల కేంద్రంలో ఆదివారం 'జీవనరేఖ' ఆసుపత్రిని కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రి ఏర్పాటవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో రాత్రివేళల్లో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గి, స్థానిక ప్రజలకు తక్షణ వైద్యం అందుబాటులోకి రావడం ద్వారా ఈ ఆసుపత్రి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సేవాభావంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్, పిల్లి శేఖర్, సయ్యద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు. జీవనరేఖ ఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ.. తక్కువ ఫీజుతో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను సమర్థవంతంగా అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ ఆసుపత్రి ప్రారంభంతో కమాన్‌పూర్, పరిసర ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువకానున్నాయి.

## సుల్తాన్ పూర్‌లో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**ఎలిగేడు,ఏప్రిల్ 26(జనంసాక్షి) :** ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో కవ్వంపల్లి మహా కుటుంబం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న కవ్వంపెల్లి ఇంటి పేరు గల వారు సమిష్టిగా ఏర్పడి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా కీ.శే. కవ్వంపల్లి సత్తయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం, కీ.శే. కవ్వంపల్లి రాజయ్య కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తాలను అందజేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి దుఃఖాన్ని పంచుకుని భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కవ్వంపల్లి మహా కుటుంబ సమన్వయకర్త కవ్వంపల్లి భూమేష్, సుల్తానుపూర్ సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య,కవ్వంపల్లి కనుక రాజు (ఎస్ జి టి),భూపాతిపూర్ ఏవైసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సంపత్,కవ్వంపల్లి మనోహర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమము



**ఎలిగేడు,ఏప్రిల్ 26(జనంసాక్షి) :** మండల కేంద్రములో ఉన్న మధుర పంక్షన్ హాల్ లో ఆర్ ఎస్ ఎస్ శతాబ్ధి సందర్భంగా హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.భక్తితో కూడిన రామనామ స్మరణతో కూడిన పాటలు ,ఉపాన్యాసాలు ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హన్మాన్ భక్తులు నిర్వహించిన మహార్యాలి గ్రామ ప్రజలను ఎంతో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా విష్ణుసేవానందగిరి స్వామి ,ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సంపర్కప్రముఖ్ సుధాకర్ విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి జిల్లా సంయోజక్ తారభాయి,రిటైర్డ్ ఎం ఈ వో రాజిరెడ్డి ,భక్తులు, యువకులు, మహిళలు ,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐడీఓసీ పెద్దపల్లిలో ఘనంగా వాసవి మాత జయంతి

### కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్



**పెద్దపల్లి,ఏప్రిల్ 26(జనం సాక్షి) :** ఐడీఓసీ పెద్దపల్లిలో వాసవి మాత జయంతి వేడు కలు ఘనంగా జరిగాయని కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ తెలిపారు.ఆదివారం ఐడీఓసీ పెద్దపల్లిలో యువజన, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వాసరి మాత జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు.కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ వాసవి మాత చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ మాట్లాడుతూ వాసవి మాత బోధనలు సమాజంలో సమానత్వం, సేవా భావం,సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు దోహదం చేస్తాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు .మహానీయులను స్మరించు కుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు ప్రభుత్వం జయం తి వేడుకలను అధికారి కంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన, పర్యాటక శాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది,సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్టీ మినీ గురుకుల బాలికల పాఠశాలలోదరఖాస్తుల ఆహ్వానం

**మల్లాపూర్ ఏప్రిల్26 (జనంసాక్షి)** మల్లాపూర్ ఎస్టీ మినీ గురుకుల బాలికల పాఠశాలలో 2026–27 విద్యా సంవత్సరానికిగాను 6 సంవత్సరాలు నిండిన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల ప్రాంతీయ సమన్వ యాధికారి డిఎన్.వెంకన్న తెలిపారు. 1వ తరగతిలో 30 సీట్లు, 2 తరగతిలో12 3 తరగతిలో 08 5వ తరగతిలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని, విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ సిలబస్లో విద్యాబోధన ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు మే 5లోగా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ వి. లక్ష్మీ ప్రియాంక సెల్ :9705916567 నెంబర్లో సంప్రదించాలని తెలిపారు.

# 2001 - 2002 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గన్నేరువరం, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** గన్నేరువరం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2001 నుండి 2002 వరకు చదివిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించారు. మొదట వందేమాతరంతో ప్రారంభించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి తర్వాత మరణించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు అలాగే, భౌతికంగా దూరమైన విద్యార్థులకు సంతాపం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ ప్రధానోపాధ్యాయులు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఆనాటి జ్ఞపకాలను గుర్తుచేసుకున్నారు. ఆనాడు వారు చేసిన కృషి గ్రామ ప్రజలతో గల సంబంధాన్ని గుర్తుచేశారు. వారి వద్ద విద్య నేర్చుకుని వివిధ రంగాల్లో స్థిర పడిన వారిని చూసి ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే భవిష్యత్తులో ఇంకా ముందుకు వెళ్ళాలని, ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు ఉంటాయని, ఇంత మంచి కార్యక్రమం నిర్వహించి ఎక్కడెక్కడో ఉన్న తమ ఉపాధ్యాయులను ఒక్క దగ్గరకు చేర్చినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థుల ఆటపాటలతో ఎంతో ఉత్సాహపూరితంగా వేడుక జరిగింది. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవ రెడ్డి, ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి, లక్ష్మీనారాయణ,లక్ష్మణ్, శ్రీనివాసరాజు, పిఈటి చంద్రయ్య,అటెండర్ రామస్వామి, శ్రీమాన్, కార్య విద్యా వాలంటీర్ తెల్ల రవీందర్,బట్టు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, తొమ్మిది మంది ఉపాధ్యాయులు, 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ జగదంబ సేవలాల్ గుడికి భూమి పూజ చేసిన సర్పంచ్

**ముస్తాబాద్ ఏప్రిల్ 26( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం గోపాలపల్లి గ్రామంలో సర్పంచ్ భూక్యా సునీత గురు బాబు ఆధ్వర్యంలో శ్రీ జగదంబ సేవలాల్ మహారాజ్ నూతన గుడికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా మండల సర్పంచులు సర్పంచుల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్, బొమ్మెన ఆంజనేయులు, మేంగని శ్రీనివాస్, కరుణాకర్, జగదాంబ సేవలాల్ మహారాజ్ పూజారులు, తండావాసులు గ్రామస్తులు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# జనగామలో ఉచిత దంత వైద్య శిబిరం

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం మండలం జనగామ గ్రామంలో ఆదివారం శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరం విజయవంతమైంది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ శిబిరానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. శిబిరంలో అందించిన ఉచిత సేవలు ఈ వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులచే పరీక్షలతో పాటు ఈ క్రింది సేవలను పూర్తిగా ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో లికార్పొరేటర్ తోకల శ్యామని రమేష్ , స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రశాంత్, బొడ్డు మహేందర్, జువ్వాడి మాధవ్ రావు, అరెల్ల రవితేజ, జనగామ సంతోష్, సిద్ద తిరుపతి, జనగామ బద్రి, భీమా సాగర్, ముత్యాల రమేష్, అక్కపాక కుమార్, మేకల సంపత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, వార్డు ప్రజలు, వృద్ధులు, పిల్లలు ఈ అవకాశాన్ని పెద్ద ఎత్తున వినియోగించుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ యాజమాన్యానికి, మేనేజ్‌మెంట్ డా సుమలత,ప్రతినిధులు సునీల్, ప్రశాంత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



# స్వీయ గణనలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 26:(జనం సాక్షి)** జనగణన 2027 లో భాగంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా స్వీయ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం నగరంలోని తన నివాసంలో జనగణన పోర్టల్ ద్వారా సంబంధిత అధికారులు స్వీయ నమోదు వివరాలు, ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ జనగణనలో పాల్గొనాలని స్వీయ నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎటువంటి అపోహలకు గురికాకుండా ప్రభుత్వ అధికారిక పోర్టల్ లో తమ వివరాలను పొందుపరచాలన్నారు. అధికారులు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తారని, అలాగే ప్రజలు కూడా స్వయంగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్, తహసిల్దార్ బాలరాజు, టిపిఓ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న ఫోన్ అందజేసిన ఎస్సై

**ముత్తారం ఏప్రిల్ 26(జనంసాక్షి)** పోగొట్టుకున్న సెల్ ఫోన్ సీఈఐఆర్తో గుర్తించి ఎస్సై ఎన్.రవికుమార్ బాధితుడికి అందజేశారు.ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన మల్యాల వెంకట్రాజం కొద్ది రోజుల క్రితం పోతారం గ్రామం నుండి గోదావరిఖని పట్టణానికి ద్విచక్ర వాహనంపై వెళ్లి వస్తున్న క్రమంలో తన సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు.బాధితుడు పోలీసులను ఆశ్రయించగా సీఈఐఆర్ యాప్ ఫోన్ వివరాలు నమోదు చేసి,బ్లాక్ చేశాడు. అనంతరం పోలీసులు ఫోన్ను రికవరీ చేశారు.అనంతరం సెల్ ఫోన్ ను బాధితుడికి ముత్తారం పోలీస్ స్టేషన్లో ఎస్సై అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు.ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ



వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై సుధాకర్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రాలు తెరిచారు కొనుగోలు మార్చారు

**గంభీరావుపేట ఏప్రిల్ 26(జనం సాక్షి);** గంభీరావుపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అధికారులు ప్రారంభించారు. మండల కేంద్రంలోని, నాయకమ్మ టెంపుల్ వద్ద, రైతులు కేంద్రాలకు వడ్లు తెచ్చి పదిహేను రోజులైనా ప్రారంభం నాటి నుండి కాంటా పెట్టకపోవడంతో సెంటర్లలో కుప్పలు తెప్పలుగా వడ్ల రాశులు ఓ వైపు అకాల వర్షం భయం రైతులకు తప్పని తిప్పలు రాత్రిళ్లు కుప్పల వద్దే పడిగాపులు రైతులు పండించిన పంటకు మద్దతు ధర సర్కారు కల్పిస్తున్నప్పటికీ కొనుగోళ్లలో అధికారుల నిర్లక్ష్యం.. కేంద్రాలకు వడ్లు తెచ్చి రోజులు గడుస్తున్నా కాంటా పెట్టకపోవడంతో పంట కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్నది. మండలంలో 22 కేంద్రాలు ప్రారంభించారు మ్యాచర్ వచ్చి నప్పటికీ కాంటాలు వెయ్యడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జిల్లా అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు వేగవంతంగా చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



# వీరబ్రహ్మేంద్ర స్వామి 333 వ ఆరాధన మహోత్సవాలు



**పిట్లం ఏప్రిల్ 26(జనంసాక్షి)** పిట్లం మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో 333 వ ఆరాధన మహోత్సవాలు సందర్భంగా సుప్రభాతం, అభిషేకం, స్వామి వారి జీవిత చరిత్ర, యోగనిష్ట, గులాల్, జీవ సమాధి, ధ్వజ స్తంభ స్థాపన, వంటి కార్యక్రమాలను ఆలయ కమిటీ అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ సందర్భంగా పురోహితులు హన్మండ్లు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి గొప్ప కాలజ్ఞాని గా భూమండలంపై కీర్తి గడించారు. అంతేకాక ఆయన రాజయోగి, హేతువాది, తత్వవేత్త,గా ప్రసిద్ధి చెందారు. ప్రపంచంలో ఏ వింత జరిగినా 'బ్రహ్మంగారు అప్పుడే చెప్పారు' అనడం మనం వింటుంటాం కుల మతాలను రూపుమాపేందుకు కృషిచేసి సంఘ సంస్కర్తగా పేరు పొందారు అని అన్నారు. కాళికాంబ సప్తశతి, వీర కాళికాంబ శతకాల ద్వారా ప్రపంచానికి తత్వ బోధ చేసి జగద్గురువుగా ప్రఖ్యాతిగాంచారు. చివరికి దైవ స్వరూపులుగా వినూతి కెక్కారు. జీవన సమాధి నిష్ట పొంది భక్తులని ఇప్పటికీ అనుగ్రహిస్తున్నారు అని అన్నారు.

# ముగిసిన కుల జనగణన శిక్షణ తరగతులు

**ముత్తారం ఏప్రిల్ 26(జనంసాక్షి)** రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా రెండు బ్యాచ్ల ఎనమరేటర్లు,సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం ముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైంది. 6రోజుల పాటు తహశీల్దార్ పర్యవేక్షణలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆదివారం రోజున ఎనమరేటర్లు,సూపర్‌వైజర్లకు శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిసినవి.ఈ కార్యక్రమంలో ముత్తారం మండలంలోని 15 గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఆదివరాహస్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేస్తాం..!

## ప్రమాణ స్వీకారంలో చైర్మన్ ముస్త్యాల దామోదర్

**మంథని, (జనంసాక్షి) :**
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు సహకారంతో ఆదివరాహస్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తామని దేవస్థానం నూతన చైర్మన్ ముస్త్యాల దామోదర్, డైరెక్టర్లు అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలోని కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివారాహ స్వామి దేవస్థానం నూతన చైర్మెన్‌గా జూలపల్లి మాజీ ఎంపీటీసీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముస్త్యాల దామోదర్, డైరెక్టర్‌లు గా చాట్ల రాయమల్లు, తాళ్ల భాగ్య శ్రీ లక్ష్మీనారాయణ , పిల్లి రాజు, సాగి శ్రీనివాస్ రావు, తిమ్మరాజు గిరిజ - సంతోష్, తీగల రాజయ్య, కుందారపు శంకర్, గాజుల శ్రీనివాస్, బుస శ్రీనివాస్, బొజ్జ సతీష్, అనవేన శ్యామల - సదయ్య, కొంతం శ్రీనివాస్, మల్యాల మల్లేష్, అఫీషియల్ సభ్యులుగా ఆలయం అర్చకులు వరప్రసాద్ లు ఆలయ ఈవో కాంతారెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయ నున్నారు.



ఆదివరాహస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ మోహన్‌శర్మ అతిథులుగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో మండలం లోని పలు గ్రామాల సర్పంచ్ లు రంగు సత్యనారాయణ గౌడ్ , బంగారు కళ్యాణి మహేష్, బొంగోని సదిగౌడ్, పొనగంటి కుమార్, జంగిలిపోచాలు, వనం రామచంద్ర రావు, ఉపసర్పంచ్‌లు, కమాన్ పూర్ మండలం నుంచే కాకుండా మంథని డివిజన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో ఆర్య వైశ్య సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.




# గొర్రెను ఎత్తుకెళ్లిన ముగ్గురు వ్యక్తులు దేవాశుద్ది చేసిన గ్రామస్తులు

○ ముగ్గురిలో ఒకరు పరార్ ○ఇద్దరినీ పోలీస్ స్టేషన్లో అప్పగించిన గ్రామస్తులు

**గన్నేరువరం, ఏప్రిల్ 26 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలం ఖాసీంపేట గ్రామ శివారులో మైలారం చౌరస్తా వద్ద ఖాసీంపేట గ్రామానికి చెందిన గొర్ల కాపరి సందవేణి నాగరాజు ఆదివారం గొర్రెలను మేపుతూ వేరే ప్రదేశానికి గొర్రెలను తీసుకెళ్తుండగా ఒక గొర్రె వెనుక ఉండడం వలన వద్దూరు,ఖాసీంపేట రోడ్డు ద్వారా చౌరస్తా వద్దకు వచ్చిన గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు వచ్చి ఒక గొర్రెను కాళ్లు కట్టేసి టూ 26 ఆ 9283 గల ద్విచక్ర వాహనంపై గొర్రెను ఎత్తుకొని వెళ్తుండగా చూసిన వ్యక్తి ఈ గొర్రె ఎవరిదని అడగగా మాదే అంటూ సమాధానం చెబుతూ బైక్ మీద గన్నేరువరం వైపు వెళ్లిపోయారు. గొర్ల కాపరి నాగరాజు గన్నేరువరంలో ఉన్న తన బంధువులకు సమాచారం ఇచ్చారు.. స్థానికులు వెంబడించి తప్పించుకుని పారిపోయిన ముగ్గురు వ్యక్తుల్లో ఇద్దరు వ్యక్తులను బైకును పట్టుకొని దేవా శుద్ధి చేసి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. గొర్ల కాపరి సందవేణి నాగరాజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం..



# మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవు

## బోయినపల్లి ఎస్ ఐ ఎన్. రమాకాంత్

**బోయినపల్లి, ఏప్రిల్ 26 (జనంసాక్షి)**
మండల కేంద్రంతో పాటు వెంకటరావుపల్లి గ్రామం లో ఆదివారం పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 15 మంది మందుబాబులు పట్టుబడ్డారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని ప్రధాన కూడళ్లలో ఎస్ ఐ ఎన్. రమాకాంత్ ఆధ్వర్యంలో 'స్పెషల్ డ్రైవ్' నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 15 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం కలగడమే కాకుండా, ఎదుటివారి ప్రాణాలను బలితీసుకున్న వారవుతారని ఆయన హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.







# ఘనంగా వాసవి మాత జయంతి

**పిట్లం ఏప్రిల్ 26(జనంసాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనంలో వాసవి మాత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి కుంకుమ పూజలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడు గంగ ప్రవీణ్ మాట్లాడుతూ.... వాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల కులదేవతగా వాసవి మాతకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. ఆర్యవైశ్యులు వ్యాపార రంగంతోపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వాసవి మాత జయంతిని ఈ ఏడాది ప్రభుత్వపరంగా నిర్వహించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి మండల ఆర్యవైశ్య సంఘం తరఫున కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు బొడ్ల రాజు మహిళా కమిటీ అధ్యక్షులు ఉడుగుల ప్రేమల, మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ గన్ను శ్రీనివాస్ మృతి పట్ల వొడితల ప్రణవ్ తీవ్రగ్భాంతి

**హుజూరాబాద్, ఏప్రిల్ 26 (జనంసాక్షి ):**
హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గన్ను శ్రీనివాస్ అకాల మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తీవ్రగ్భ్బాంతిని వ్యక్తం చేశారు. శనివారం ఉదయం గుండెపోటుతో జర్నలిస్టు శ్రీనివాస్ మృతి చెందారన్న విషయం తెలుసుకున్న వొడితల ప్రణవ్ ఆదివారం సాయంత్రం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గన్ను శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం భార్య గీత, కుమారుడు వినయ్, కుమార్తె సోనియావర్షిణీ, కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ... గన్ను శ్రీనివాస్ మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటని అన్నారు. ఓ మంచి జర్నలిస్టును, ఆత్మీయుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయనకు పని పట్ల ఉన్న నిబద్ధత అందరికీ ఆదర్శమన్నారు. జర్నలిస్టు రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీనివాస్ హఠాత్మరణం తీర్చలేని లోటన్నారు. ఈ కష్టసమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి రఘు, ఉపసర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు పోలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, మండల అధ్యక్షురాలు, వార్డు మెంబర్లు పుల్ల రాధా, వేల్పుల సునీల్ కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.




# ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవం

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 26 (జనంసాక్షి):**
పారిశ్రామిక ప్రాంతంలో శ్రీ విశ్వకర్మ శివాలయములో ఆదివారం జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 333వ ఆరాధన గురు పూజ మహోత్సవము ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక శ్రీనివాసాచార్యులు, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు నాగులమల్యాల రాజమౌళిలు ఉదయము 5 గంటలకు సుప్రభాత భేరి, మూల విరాటులకు అభిషేకములు, ప్రత్యేక షోడశ పూజలు, మండపారాధనలు ప్రధాన కాలుష్య పూజలు హోమ కార్యక్రమాలు



నిర్వహించారు. తదనంతరం భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాద వితరణ, అన్న ప్రసాద వితరణగావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# భీమేశ్వర ఆలయంలో ప్రముఖుల ప్రత్యేక పూజలు

**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో సేవలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ ప్రవచనకర్త బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమెరికాలోని న్యూ జెర్సీలో శివ విష్ణు ఆలయం నిర్మాణంలో సేవలందించిన రఘు శర్మ సంస్కృత సోదరుడుకూడా ఆలయానికి విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. ప్రధానమంత్రి సలహాదారులుగా ఉన్న ఆదిత్య దీక్షిత్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని భక్తిపూర్వకంగా దర్శించుకున్నారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. భక్తులు శాంతియుతంగా దర్శనాలు చేసుకుని స్వామివారి కృపను పొందారు. ఆలయ వాతావరణం భక్తి పరవశంతో నిండిపోయి ఆధ్యాత్మికంగా మారిందినీ ఆయన అన్నారు.

# పీర్జాదిగూడ మాజీ మేయర్ గృహప్రవేశ వేడుకల్లో కసిరెడ్డి అనిల్ రెడ్డి

**సుల్తానాబాద్,ఏప్రిల్ 26(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మండలం లోని కనుకుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కసిరెడ్డి అనిల్ రెడ్డి ఆదివారం హైదరాబాదులోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పీర్జాదిగూడ మాజీ మేయర జక్కా వెంకట్ రెడ్డి క్రాంతి నూతన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పిఏంసి ప్రధాన కార్యదర్శి ఏడవెల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ దొంత్రి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు.





# ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

## అధికారికంగా నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేసిన ఆర్యవైశ్యులు

**వేములవాడ, ఏప్రిల్ 26 (జనంసాక్షి):**
వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో గల వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస, ధర్మం త్యాగానికి ప్రతిరూపమైన వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో ఆర్యవైశ్యులు చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వాసవి మాత జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో ఆర్యవైశ్య సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# జోన్ చైర్మన్ -3గా లయన్ మునువాడ శంకర్

**వేములవాడ ఏప్రిల్ 26 (జనంసాక్షి):**



లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి (కరీంనగర్) పరిధిలో 2026-27 సంవత్సరానికి గాను జోన్ చైర్మన్ -3గా లయన్ మునువాడ శంకర్ ని జిల్లా గవర్నర్ లయన్ మోర బద్రేశం(ఎలెక్ట్) నియమించారు. మనువాడ శంకర్ ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనుపురంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యారంగంలోనే కాకుండా సేవా కార్యక్రమా లలో కూడా చురుకుగా పాల్గొంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ నియామకంపై లయన్ నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ శంకర్ కి అభినందనలు తెలిపారు.

# బండారు ప్రకాష్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ చర్యలు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 26 (జనంసాక్షి):**



పోచంపల్లి పట్టణ, మండల కార్యవర్గ అత్యవసర సమావేశం మండల ముఖ్య నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో బండారు ప్రకాష్ రెడ్డి పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ, కాంగ్రెస్ పార్టీ గౌరవం, ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నాడని నాయకులు తెలిపారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందున ఆయనను కాంగ్రెస్ పార్టీ శాశ్వత సభ్యత్వం నుండి రద్దు చేస్తూ, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కాంగ్రెస్ పార్టీ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఎవరైనా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ కాసుల అంజయ్య గౌడ్, కౌన్సిలర్ రావుల జంగయ్య, నాయకులు కొయ్యడ శ్రీనివాస్, గునిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు

# ఇబ్బంది లేకుండా చూడాలి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

**అడ్డగూడూర్/ఏప్రిల్ 26(జనంసాక్షి)**
రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు అన్నారు . ఆదివారం మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్వహించే కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి 17% శాతం మ్యాచరు వచ్చే విధంగా ఆరబెట్టాలన్నారు. సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయా లని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పడి నట్టు నుంచి సన్న బియ్యం పంపిణీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, కొత్త రేషన్ కార్డులు,మహిళలకు ఉచితపస్ ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలు అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం గట్టు సిం గారం గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధి దారు లైన ఈదుల దుర్గమ్మ- రాములు,కూరెల్లి ధనలక్ష్మి -సంపత్ ల నూతన గృహాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణా నికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుతుల ఉపేంద్ర నాగరాజు, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి,ఎంపీడీవో శంకరయ్య, ఏఓ పాండురంగ చారి, ఏఈ గోపి, ఏఈఓ నవనీత,ఏపిఎం కళా వతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి , వెల్దేవి సర్పంచ్ రాచకొండ రమేష్, రేపాక(డి)సర్పంచ్ ముక్కామల శ్రీకాంత్, ఆజిం పేట సర్పంచ్ కన్నబోయిన లింగస్వామి, గట్టు సింగారం ఉపసర్పంచ్ చెరుకు నరసింహ,వల్లభట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, ఇటికాల చిరం జీవి, బాలెంల సైదులు, పూజల నరసయ్య,సీసీ ప్రసాద్,మహిళ సమాఖ్య అధ్యక్షురాలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికతో నిర్మల పాఠశాలలో సందడి

**హాలియా, ఏప్రిల్ 26 జనంసాక్షి:**
హాలియాలోని నిర్మల ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందభరిత వాతా వరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. పూర్వ విద్యార్థులు తమ విద్యా దశలో ఎదురైన అనుభవా లను పంచుకుంటూ, గురువుల సేవలను స్మరించు కున్నారు. పాఠశాలలో నేర్చుకున్న విలువలు తమ జీవిత విజయాలకు పునాది అయ్యాయని పలువురు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో సాంస్కృతిక కార్యక్రమాలు, స్మృతిచిహ్నాల ప్రదానం, పాత మిత్రుల పరిచయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణంతా ఉత్సాహంతో కళకళలాడింది. పూర్వ విద్యార్థుల సమ్మేళనం విద్యాసంస్థతో ఉన్న అనుబంధాన్ని మరింత బలపరిచిందని, ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని పాల్గొన్నవారు కోరారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో అందరూ ఆనందోత్సాహాలతో వీడ్కోలు పలికారు.

# మోత్కూర్‌లో ఘనంగా వివాహ వేడుక ఎమ్మెల్యే మందుల సామేలు ఆశీర్వాదాలు

**మోత్కూరు ఏప్రిల్ 26 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఆల్‌ఆన్ గార్డెన్‌లో బూడిద ఈశ్వర్ లాస్యల వివాహ వేడుక శుభముహూర్తంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ, దాంపత్య జీవితం పరస్పర గౌరవం, ప్రేమ, సహనంతో ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ పెద్దల ఆశీస్సులతో కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

